## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ కాశీపురం కాలనీలో 14 కాలనీలతో ఏర్పడిన జేఏసీ సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ హాజరయ్యారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు రోడ్లపై పారడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, బాక్స్‌డ్రైన్‌ను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి దీనిపై స్పందిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కాలనీల కన్వీనర్ మన్మథరెడ్డి, కాలనీవాసులు తదితరులున్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



తాగునీటిని అందిస్తున్న రేణుకారవికుమార్

బోడుప్పల్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిగురు రేణుకా రవికుమార్ సొంత నిధులతో ఆదివారం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2016 సంవత్సరం నుంచి వేసవికాలంలో బాటసారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు సూరజ్‌నగర్ కమాన్, బొల్లిగూడెం చౌరస్తా, వెంకట్‌రెడ్డి నగర్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రజలందరూ వేసవికాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉండాలి



మల్కాజిగిరి: బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉన్నప్పుడే గుర్తింపు ఉంటుందని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచార్యులు అన్నారు. ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లో కాప్రా నగర బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ వేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఐక్యత ముఖ్యమన్నారు. 30 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సులువుకాదని, నిర్వాహకులు సాధించడం హర్షనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్లు శ్రవణ్, సునీతాయాదవ్, నాయకులు కెకెబీఏశర్మ, రాంబాబు, వాసుదేవరావు, వేణుగోపాల్‌రావు, చారి, మూర్తి, రామకృష్ణ తదితరులున్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం జరిగిన కార్యక్రమంలో పంచమ వేద నాట్య నిలయం నాట్యగురువు కనకదుర్గ శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. బ్రహ్మాంజలి, అదిగో అల్లదిగో, భామాకలాపం లాంటి ప్రదర్శనలను కళాకారులు సాధ్య, హరీష్, అపేక్ష, రోమాక్షి తదితరులు ప్రదర్శించి అలరించారు. గాయకులు ప్రణయ్‌కుమార్ హాజరై కళాకారులను సత్కరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి చిత్రపటం బహూకరణ

కీసర: దమ్మాయిగూడ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమేశ్ సీఎం రేవంత్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సీఎంకు ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్–మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపుకోసం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కృషిచేయాలని పిలుపునిచ్చారు. దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సామలశ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



శామీర్‌పేట్: వేసవికాలంలో ప్రజలు అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కే.వీ సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం తుర్కపల్లిలోని ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు. ఫైర్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ఉప్పల్: ఉప్పల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాలై మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ ప్రాంతానికి చెందిన చోటు కుమార్ సాహు (26) నాగోల్ మెట్రోస్టేషన్ పరిసర ప్రాంతంలో జ్యూస్ సెంటర్ నడుపుతాడు. ఆదివారం తన జ్యూస్ బండితో అడ్డాకు వెళ్తుండగా.. నాగోల్ చెత్త ట్రాన్సిట్ పాయింట్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన చెత్త ట్రాలీ (ఏపీ 22 వై 8312) ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108 ద్వారా ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ.. మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



ఉప్పల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, కార్పొరేటర్ రజిత



ఉప్పల్ చౌరస్తాలో కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, వివిధ సంఘాల ప్రతినిధులు



ఉప్పల్ ఎన్‌జీఆర్ఐలో డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌కుమార్ తదితరులు



మేడిపల్లి భగత్‌సింగ్‌నగర్‌లో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి



ఆనంద్‌బాగ్‌లో కార్పొరేటర్ శ్రవణ్



రామంతాపూర్‌లో మాదిగ సేవా సమితి సభ్యులు



మౌలాలిలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



అల్వాల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నందికంటి శ్రీధర్



నాచారం రాఘవేంద్రనగర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఓల్డ్ అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

ఉప్పల్/మల్కాజ్‌గిరి జోన్ పరిధిలో అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాలనీ సంఘాల ప్రతినిధులు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ చిత్రపటం, విగ్రహాలకు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు.

– ఉప్పల్/ మల్కాజ్‌గిరి జోన్ల బృందం



పీర్జాదిగూడలో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి



ఈసీఐఎల్ చౌరస్తాలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి





మల్లాపూర్‌లో..



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్



గౌతంనగర్ ఇందిరానెహ్రూనగర్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు



హబ్సిగూడ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



నాచారంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్



బోడుప్పల్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు



మౌలాలిలో కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్



కేసీఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



మల్కాజిగిరి: ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతతకు మార్గమని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాల బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక, మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన శ్రీవారి కళ్యాణం బృందావన్ గార్డెన్స్‌లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సతీమణి జమునతో కలిసి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత క్రమశిక్షణ, నిజాయితీగా జీవించడానికి అలవాటును నేర్పిస్తుందన్నారు. భారతీయుల రక్తంలోనే ఆధ్యాత్మికత, సనాతన ధర్మ భావజాలం ఏదోఒక రూపంలో కనిపిస్తుందని దీనికి బ్రాహ్మణ సమాజం ఎంతగానో దోహదపడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ శ్రవణ్, ఐక్యవేదిక కన్వీనర్ లక్ష్మణ్‌ప్రసాద్‌శర్మ, కో– ఆర్డినేటర్ చక్రధర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో శ్రీవారి కల్యాణాన్ని అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, తులసి రమణాచార్యులు నిర్వహించారు. ప్రతినెలా రెండో ఆదివారం శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్నామని ఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే..!

మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి



ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న పట్నం సునీతామహేందర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డిలతో కలిసి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని ఆరోపించారు. ఒక్కసారి నమ్మి ఓటు వేయకపోతే పదేళ్లు వెనక్కి నెట్ట బడుతామని విమర్శించారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో కూరగాయల విక్రయిస్తూ.. ఓటును అభ్యర్థించారు. పదేళ్ల ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో పనిచేసిన అనుభవం ఉందని ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలు తాను తెలుసుకున్నానన్నారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్లు దాదాపుగా 9 లక్షల వరకు ఉన్నారని ఓ మహిళగా చట్టసభలకు వెళ్లే అవకాశం కల్పించాలని కోరారు.

## బీజేపీ మహిళామోర్చా.. ఇంటింటి ప్రచారం



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ పార్టీ జిల్లా మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు బోదాసు మాధవి ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఆమె ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



రోడ్‌షోలో పాల్గొన్న ఈటల రాజేందర్

బోడుప్పల్: బీజేపీ కార్యకర్తలు, నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బోడుప్పల్‌లో శనివారం రాత్రి మల్లయ్యనగర్ నుంచి రెండు వేలమంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఓటర్లంతా ఆలోచించి ఓటెయ్యాలన్నారు. ఈ రోడ్‌షోలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి, మేడ్చల్‌రూరల్ జిల్లా కార్యవర్గసభ్యులు తుపుత్ ఆనంద్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నూతన సమన్వయ కమిటీ సమావేశం



పీర్జాదిగూడ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 13వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడిగా గడీల జగన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా లగ్గాని సోమేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. త్వరలో డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారంలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా ముగిసింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొబ్బిలి సురేందర్‌రెడ్డి, నిమ్మ అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సర్వేష్‌యాదవ్, కొండల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, బల్వంత్‌రెడ్డి తదితరులున్నారు.

◆ బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు అనిల్‌కిషోర్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి